ESTD : 1999


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి ఖమ్మం జిల్లా

సోమవారం 14 సెప్టెంబర్ 2026 పేజీలు : 10



### పర్యావరణ పరిరక్షణకు
## మట్టి విగ్రహాల పంపిణీ


2 లో..

**సత్తుపల్లి, సెప్టెంబర్ 13, (విజన్ ఆంధ్ర)** పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ లక్ష్యంగా గత తొమ్మిదేళ్లుగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని మాధురి మధు తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం సత్తుపల్లిలో 2,000 మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని సత్తుపల్లి ఆర్టీసీ డీఎం లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మొదటి
## సంవత్సరం ప్రవేశాలకు ఈనెల 30 వరకు గడువు పొడిగింపు



2 లో..

**పాల్వంచ, ప్రతినిధి సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నందు మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఈనెల 30 వరకు గడువు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి పద్మ మరియు కోఆర్డినేటర్ పారెల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసుకోని వారు ఈనెల 30 లోపు రిజిస్ట్రేషన్ చేసుకుని సర్టిఫికెట్లను అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ

## పాల్వంచ-కొత్తగూడెం వేదికగా జాతీయ స్థాయి టెన్నిస్ టోర్నమెంట్

- ఈ నెల 16 నుంచి 22 వరకు నిర్వహణ
- కలెక్టర్, ఎస్పీలకు ఆహ్వానం పలికిన జిల్లా టెన్నిస్ అసోసియేషన్


2 లో..

**పాల్వంచ ప్రతినిధి సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ-కొత్తగూడెం వేదికగా ఈ నెల 16 నుంచి 22వ తేదీ వరకు జాతీయ స్థాయి టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి తెలిపారు. శ్యామల గోపాలన్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ చైర్మన్ నల్లా సురేష్‌రెడ్డి సహకారంతో నిర్వహించనున్న ఈ టోర్నమెంట్‌లో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన టెన్నిస్ క్రీడాకారులు పాల్గొననున్నారు. టోర్నమెంట్‌లో అండర్-35, అండర్-45, అండర్-65, అండర్-75 విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పాల్వంచ శ్రీనివాస కాలనీ మినీ స్టేడియం, కేటీపీఎస్ కాంప్లెక్స్, నవభారత్ కాలనీ, కొత్తగూడెం ప్రగతి మైదానం, సింగరేణి కాలరీస్ టెన్నిస్ కోర్టుల్లో వివిధ మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు

# వర్క్ అడ్జస్ట్మెంట్‌పై రగిలిన వివాదం

- ఎంఈఓపై అనుచిత ప్రవర్తనపై పీఆర్‌టీయూ టీఎస్ ఖండన
- 20 మంది వచ్చి నినాదాలు చేయడం దురదృష్టకరమని ఆవేదన
- మండల అధ్యక్ష కార్యదర్శులు పాకాల రమేష్, చాంద్ సాహెబ్

**కల్లూరు, సెప్టెంబరు 13 (విజన్ ఆంధ్ర)** కల్లూరు మండలంలో వర్క్ అడ్జస్ట్‌మెంట్ విషయంలో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) కార్యాలయంలో చోటుచేసుకున్న పరిణామాలపై పీఆర్‌టీయూటీఎస్ కల్లూరు మండల శాఖ తీవ్రంగా స్పందించింది. పాఠశాలల పనివేళల్లో బోధనకు ఆటంకం కలగకుండా కేవలం నలుగురు సంఘ బాధ్యులు మాత్రమే చర్చకు రావాలని ఎంఈఓ సూచించినప్పటికీ, సుమారు 20 మంది వచ్చి పెద్దగా నినాదాలు చేస్తూ వాదనకు దిగడం దురదృష్టకరమని పిఆర్టియు టీఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు పాకాల రమేష్, చాంద్ సాహెబ్ అన్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం జిల్లా విద్యాశాఖాధికారి ఈ నెల 8న జారీ చేసిన వర్క్ అడ్జస్ట్‌మెంట్ ఉత్తర్వులపై వివరణ కోరేందుకు టీఎస్‌యూటీఎఫ్ నాయకులు ఈ నెల 11న ఎంఈఓ కార్యాలయానికి వెళ్లారు. ఉదయం 10.30 గంటలకు నలుగురు బాధ్యులు మాత్రమే రావాలని ముందుగా సూచించినప్పటికీ సుమారు 11 గంటల సవ-ుయంలో దాదాపు 20 మంది



2 లో..

### మహిళలపై జరిగే అఘాయిత్యాల నిర్మూలనకు
# మారాల్సింది చట్టమా ? మనస్తత్వమా..?


2 లో..

**గుండాల సెప్టెంబర్ 13 విజన్ ఆంధ్రా :** ప్రతి సారి ఒక అత్యాచారం వార్త వెలుగులోకి వచ్చినప్పుడు మనం కొన్ని రోజులు ఆవేదన చెందుతాం. కొవ్వొత్తుల ర్యాలీలు చేస్తాం. సోషల్ మీడియాలో ఆగ్రహం వ్యక్తం చేస్తాం. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తాం. కానీ కొద్ది రోజులకే మరో వార్త వస్తుంది. మరో అమ్మాయి జీవితాన్ని చీకటిలోకి నెట్టిన ఘటన మన ముందుకు వస్తుంది. అప్పుడు మళ్లీ అదే బాధ, అదే ప్రశ్నలు. అసలు ఈ దేశంలో మహిళలపై అఘాయిత్యాలు ఎందుకు ఆగడం లేదు? అత్యాచారం అనేది కేవలం ఒక నేరం కాదు. అది ఒక మహిళ గౌరవాన్ని, స్వేచ్ఛను, భద్రతను, జీవితాన్ని ఛిద్రము చేసే క్రూరమైన హింస. ఒక శరీరంపై దాడి మాత్రమే కాదు, ఒక మనసును జీవితాంతం వెంటాడే గాయం. ఈ సమస్యను కేవలం "కామాంధత్వం" అనే ఒక్క మాటతో కొట్టిపారేయలేం. ఎందుకంటే చాలా పరిశోధనలు, సామాజిక విశ్లేషణలు చెబుతున్న

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఈనెల 30 వరకు గడువు పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి..)

స్టడీ సెంటర్ పాల్వంచ లో వెరిఫికేషన్ చేసుకోవలసిందిగా తెలియజేశారు.

**విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నూతన కార్యక్రమాలు**

విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడంతో పాటు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, ఆర్థిక స్వావలంబన కల్పించే లక్ష్యంతో డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పలు వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోంది. విద్యార్థులు చదువుతో పాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పొందేలా విశ్వవిద్యాలయం ప్రత్యేకంగా కృషి చేస్తోంది. దీనిలో భాగంగా..

**స్టైపెండ్‌తో అప్రెంటిస్‌షిప్ కార్యక్రమం!**

విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమైన రిటైలర్స్ అసోసియేషన్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (రాస్కి) సహకారంతో స్టైపెండ్ ఆధారిత అప్రెంటిస్‌షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. బి.ఏ., బి.కాం., బి.ఎస్సీ. వంటి పట్టభద్ర కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా చదువుతో పాటు ప్రాయోగిక శిక్షణ పొందవచ్చు. శిక్షణ సమయంలో విద్యార్థులకు నెలకు కనీసం రూ.7,000 నుంచి గరిష్ఠంగా రూ.24,000 వరకు స్టైపెండ్ పొందే అవకాశం ఉంది. వారానికి కనీసం మూడు రోజులు పనిచేసే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. దీని ద్వారా విద్యార్థులకు చదువు, శిక్షణ, అనుభవం, ఆదాయం, ఉపాధి అనే ఐదు ప్రయోజనాలు ఒకేసారి లభించే అవకాశం కలుగుతుంది. అర్హత కలిగిన విద్యార్థులను పరిశ్రమలతో అనుసంధానం చేసి భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ అవకాశాలకు సిద్ధం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.

**మహిళా విద్యార్థుల సాధికారత!**

వీ-హబ్ సహకారంతో మహిళా విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. మహిళల్లో వ్యాపార దృక్పథం, నాయకత్వ లక్షణాలు, ఉపాధి నైపుణ్యాలు మరియు స్వయం ఉపాధి సామర్థ్యాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.

**టీసీఎస్ ఐయాన్ ఉద్యోగ సాధక కార్యక్రమం!**

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ - టీసీఎస్ ఐయాన్ సహకారంతో విద్యార్థులకు ఉద్యోగ నైపుణ్యాలు, వృత్తిపరమైన సామర్థ్యాలు మరియు ఉద్యోగానికి అవసరమైన శిక్షణ అందించే కార్యక్రమాలను విశ్వవిద్యాలయం చేపట్టింది. తద్వారా విద్యార్థులను ప్రస్తుత ఉద్యోగ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దే అవకాశం కలుగుతోంది.

**నిపుణ ఫెలోషిప్ పథకం!**

నిపుణ ఫెలోషిప్ పథకం ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేసి, వారిని మెరుగైన ఉపాధి అవకాశాలకు సిద్ధం చేయడానికి చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా మహిళా విద్యార్థుల్లో నైపుణ్యాలు, ఉపాధి సామర్థ్యం మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంపై దృష్టి సారించారు.

**సమతా సహాయ పథకం**

ఆదివాసీ యువత, ట్రాన్స్‌జెండర్లు మరియు దివ్యాంగులకులిలి విద్యా అవకాశాలు మరియు అవసరమైన సహకారం అందించేందుకు సమతా సహాయ పథకాన్ని ప్రారంభించింది. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన విద్యా అవకాశాలను అందించడం ఈ పథకం లక్ష్యం.

**గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ!**

స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలిలితో భాగస్వామ్యంతో గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల యువతకు నైపుణ్య ఆధారిత శిక్షణ అందించేందుకు విశ్వవిద్యాలయం చర్యలు చేపడుతోంది. వివిధ వృత్తి, సాంకేతిక రంగాల్లో శిక్షణ పొందే అవకాశం విద్యార్థులకు కల్పిస్తున్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన వారికి సంయుక్తంగా ధ్రువపత్రాలు అందించే విధానాన్ని కూడా అమలు చేస్తున్నారు.

**విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం!**

డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ చేపడుతున్న ఈ నూతన కార్యక్రమాల ప్రధాన లక్ష్యం "విద్యతో పాటు నైపుణ్యం -- నైపుణ్యంతో ఉపాధి -- ఉపాధితో ఆర్థిక స్వావలంబన" సాధించడం. ముఖ్యం గా ఓపెన్ యూని వర్సిటీ విద్యార్థులకు చదువు తో పాటు ప్రాయో గిక అనుభవం, స్టైపెండ్, నైపుణ్య శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తూ వారి భవిష్యత్తును బలోపేతం చేయడానికి విశ్వవిద్యాలయం కృషి చేస్తోంది.

# మహిళలపై జరిగే అఘాయిత్యాల నిర్మూలనకు మారాల్సింది చట్టమా ? మనస్తత్వమా..?



(మొదటి పేజీ తరువాయి..)

విషయం ఏమిటంటే అత్యాచారం వెనుక కేవలం లైంగిక కోరిక మాత్రమే కాదు, అధికారం, ఆధిపత్యం, మహిళను తక్కువగా చూసే మనస్తత్వం, శిక్ష తప్పించుకోవచ్చనే ధైర్యం కూడా ఉంటాయి.మన సమాజంలో ఇప్పటికీ కొంతమంది మహిళను సమాన వ్యక్తిగా కాకుండా తమ ఇష్టానికి లోబడాల్సిన వ్యక్తిగా చూస్తున్నారు. "కాదు" అనే మాటను అంగీకరించలేని పురుషాధిక్య భావజాలం కొన్ని మనసుల్లో ఇంకా బతికే ఉంది. అదే భావజాలం కొన్నిసార్లు వేధింపులకు, దాడులకు, చివరకు అత్యాచారాలకు దారి తీస్తోంది.ఈ పరిస్థితికి కుటుంబ వ్యవస్థ కూడా కొంతవరకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. కొంతమంది పిల్లలకు చిన్నప్పటి నుంచే మహిళల పట్ల గౌరవం నేర్పించడంలో లోపాలు కనిపిస్తున్నాయి. అబ్బాయిల తప్పులను "పురుషుడు కదా" అంటూ సమర్థించే సంస్కృతి, అమ్మాయిలకే ఎక్కువ నియమాలు పెట్టే ధోరణి సమాజంలో అసమానతను పెంచుతున్నాయి.అదే సమయంలో సమాజం కూడా తన పాత్రను ప్రశ్నించుకోవాలి. బాధితురాలిని ప్రశ్నించే సమాజం, ఆమె దుస్తులు, ఆమె ప్రవర్తన, ఆమె బయటకు వెళ్లిన సమయం గురించి చర్చించే సమాజం, నేరస్తుడి మనస్తత్వం గురించి మాత్రం తక్కువగా మాట్లాడుతుంది. ఈ ధోరణి మారాలి.చట్టాలు కఠినంగా ఉన్నా, న్యాయం ఆలస్యమైతే బాధిత కుటుంబాలకు అది మరొక శిక్షగా మారుతుంది. నేరస్తుడు పట్టుబడతాడా? శిక్ష పడుతుందా? అనే సందేహం సమాజంలో ఉండకూడదు. శిక్ష తప్పదనే భయం ప్రతి నేరస్థుడి మనసులో ఉండాలి.అయితే సమస్యకు పరిష్కారం కేవలం చట్టాల్లో లేదు. ప్రతి ఇంట్లో ఉంది. ప్రతి పాఠశాలలో ఉంది. ప్రతి తల్లిదండ్రుల చేతుల్లో ఉంది. ప్రతి ఉపాధ్యాయుడి మాటల్లో ఉంది. ప్రతి యువకుడి ఆలోచనలో ఉంది.ఒక అమ్మాయి రాత్రి భయపడకుండా నడవగలిగే రోజు వచ్చినప్పుడు మాత్రమే నిజమైన స్వేచ్ఛ అర్థవంతమవుతుంది. ఒక తల్లి తన కుమార్తె బయటకు వెళ్లినప్పుడు గుండెల్లో భయం లేకుండా ఉండగలిగినప్పుడు మాత్రమే మనం అభివృద్ధి చెందిన సమాజమని చెప్పుకోగలం.ప్రతి అత్యాచారం వెనుక ఒక కుటుంబం కన్నీరు ఉంటుంది. ఒక తల్లి విరిగిపోయిన గుండె ఉంటుంది. ఒక తండ్రి మౌన వేదన ఉంటుంది. ఎన్నో కలలు సమాధి అవుతాయి. ఎన్నో జీవితాలు శాశ్వతంగా మారిపోతాయి.కాబట్టి ఇది కేవలం మహిళల సమస్య కాదు. ఇది సమాజం మొత్తం ఎదుర్కొంటున్న నైతిక సంక్షోభం.మహిళలను రక్షించాల్సిన వస్తువులుగా కాదు, గౌరవించాల్సిన మనుషులుగా చూడడం నేర్చుకున్న రోజే ఈ చీకటి తగ్గడం ప్రారంభమవుతుంది. చట్టాలు శిక్షించగలవు. కానీ విలువలు మాత్రమే మనుషులను మార్చగలవు.

- మలిపెద్ది పవన్ కళ్యాణ్
జర్నలిస్టు,గుండాల 7093052815

## పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి..)

మట్టి విగ్రహాల వినియోగం వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని, ప్రజలు రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ఉపయోగించాలని సూచించారు. గత తొమ్మిదేళ్లుగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న మాధురి మధును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానికులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ-కొత్తగూడెం వేదికగా జాతీయ స్థాయి టెన్నిస్ టోర్నమెంట్

(మొదటి పేజీ తరువాయి..)

యుగంధర్‌రెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ వై. వెంకటేశ్వర్లు, కార్యదర్శి జకరయ్య, జాయింట్ సెక్రటరీ అన్నం వెంకటేశ్వర్లు కలిసి జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్‌రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. టోర్నమెంట్‌కు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను ప్రోత్సహించాలని వారిని ఆహ్వానించారు.జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలు జిల్లాలో నిర్వహించడం ద్వారా స్థానిక క్రీడాకారులకు ప్రోత్సాహం లభించడంతో పాటు జిల్లాకు క్రీడా రంగంలో మరింత గుర్తింపు లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## వర్క్ అడ్జస్ట్మెంట్ పై రగిలిన వివాదం

(మొదటి పేజీ తరువాయి..)

ఎంఈఓ పొదిలి పద్మ ఉన్న కార్యాలయానికి చేరుకున్నారని పీఆర్‌టీయూటీఎస్ తెలిపింది. వర్క్ అడ్జస్టమెంట్ తమకు అనుకూలంగా ఉండేలా చేయాలని గట్టిగా మాట్లాడుతూ వాదనకు దిగారని, నినాదాలు, గట్టిగా అరుపులతో కార్యాలయ వాతావరణం ఉద్రిక్తంగా మారడంతో అక్కడున్న విద్యార్థులు సైతం భయాందోళనకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందని పేర్కొంది. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖాధికారితో మాట్లాడి, మూడు రోజుల సెలవుల అనంతరం ఈ నెల 17న పూర్తి వివరాలు తెలియజేస్తానని ఎంఈఓ చెప్పినప్పటికీ పరిస్థితి సద్దుమణగలేదని పిఆర్టియు నాయకులు తెలిపినారు.వాస్తవ పరిస్థితులను నమోదు చేసుకునేందుకు ఎంఈఓ మొబైల్‌లో వాయిస్ రికార్డింగ్ చేస్తుండగా, కొందరు ఆమె అనుమతి లేకుండా ఫోన్ తీసుకుని రికార్డింగ్‌ను తొలగించారని పీఆర్‌టీయూటీఎస్ ఆరోపించింది. అనంతరం నినాదాలు చేస్తూ వెళ్లిపోయారని పేర్కొంది. ఆ తర్వాత ఎంఆర్సీ కార్యాలయం వద్ద టెంట్ ఏర్పాటు చేసి ధర్నా నిర్వహించారని తెలిపింది.మహిళా అధికారిపై అనుచిత ప్రవర్తన సరికాదు. మండల విద్యాశాఖ కార్యాలయ విధులకు ఆటంకం కలిగించేలా వ్యవహరించడం, అధికారిక వ్యవహారాల్లో అనవసర ఒత్తిడి తీసుకురావడం సరికాదని పీఆర్‌టీయూ టీఎస్ మండల శాఖ పేర్కొంది. తమ సంఘానికి చెందిన సీనియర్ సభ్యురాలైన ఎంఈఓ పట్ల జరిగిన పరిణామాలపై విచారం వ్యక్తం చేస్తూ, సంఘటనను తీవ్రంగా ఖండించింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన సూచనలు ఇవ్వడంతో పాటు బాధ్యులపై అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను పిఆర్టియు మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు పాకాల రమేష్, చాంద్ సాహెబ్ కోరారు.

## పేకాట స్థావరంపై ఏన్కూరు పోలీసుల దాడి

- ఎనిమిది మందిపై కేసు నమోదు



**ఏన్కూరు, సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర):** ఏన్కూరు మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామ శివారులో పేకాట స్థావరంపై పోలీసులు ఆదివారం దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఎనిమిది మంది వ్యక్తులను ఏన్కూరు ఎస్సై నారబోయిన సంధ్య అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ.7,290 నగదు, 6 ద్విచక్ర వాహనాలు, 7 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, కల్లూరు సబ్ డివిజన్ వసుంధర యాదవ్ తెలిపారు. అక్రమ పేకాట, జూద కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఏసీపీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాల తయారీలో రసాయనాలతో ముప్పు

- రంగుల కోసం విషతుల్య పదార్థాల వినియోగం
- నిమజ్జనంతో నీటి, పర్యావరణ కాలుష్యం ద్వారా ప్రజారోగ్యం పై ప్రభావం
- మట్టి విగ్రహాల వైపు మొగ్గు చూపాలంటున్న గుడ్ లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోట పుల్లయ్య





**కల్లూరు సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర) :** వినాయక చవితి సందర్భంగా ప్రతియేటా వేలాది విగ్రహాలు తయారై పూజలందుకుంటునాయి. కానీ విగ్రహాల తయారీకి వాడే పదార్థాలు,వేసే రంగులు, నిమజ్జనం రోజు నీటిలో కలిసే రసాయనాల వల్ల పర్యావరణానికి, ప్రజారోగ్యానికి సమస్యగా మారుతోందని గుడ్ లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోట పుల్లయ్య అన్నారు. ముఖ్యంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాలు,కృత్రిమ రంగులు మరింత ప్రమాదకరమన్నారు.

**విగ్రహాల తయారీకి ఏమి వాడతారు?**

గతంలో సంప్రదాయంగా వినాయక విగ్రహాలను సహజ మట్టితో తయారు చేసేవారు. ప్రస్తుతం పెద్ద విగ్రహాలను తక్కువ సమయంలో తక్కువ బరువుతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం కోసం ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఫైబర్, సింథటిక్ పదార్థాలను ఉపయోగిస్తున్నారు. విగ్రహాలకు మెరుపు, ఆకర్షణీయమైన రంగులు ఇవ్వడానికి సింథటిక్ పెయింట్లు,వార్నిష్‌లు,గ్లిట్టర్ వంటి పదార్థాలను వాడతారు. రంగుల్లో ఉపయోగించే పదార్థాలపై ఆధారపడి సీసం, క్రోమియం,కాడ్మియం, పాదరసం వంటి భార లోహాలు ఉండే అవకాశం ఉంది. అయితే ప్రతి విగ్రహంలో ఇవన్నీ తప్పనిసరిగా ఉంటాయని కాదు. ఉపయోగించే పెయింట్, తయారీ విధానాన్ని బట్టి రసాయనాల స్వభావం మారుతుంది.

**నిమజ్జనంతో నీటి కాలుష్యం**

విగ్రహాల నిమజ్జనం అనంతరం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ పూర్తిగా కరిగిపోదు. పెయింట్లలోని రసాయనాలు మరియు ప్లాస్టిక్ అలంకరణలు నీటిలో మిగిలిపోవడం వల్ల చెరువులు,సరస్సులు, కాలువలు,నదుల్లో కాలుష్యం పెరిగే ప్రమాదం ఉంది. నీటిలో రంగులు, భారలోహాలు చేరితే నీటి నాణ్యత,జలచర జీవులకి ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. నిమజ్జనం తర్వాత మిగిలే పూలు, ప్లాస్టిక్, థర్మాకోల్, ఇతర అలంకరణ వ్యర్థాలు సమస్యను మరింత తీవ్రతరం చేస్తాయి.

**ప్రజల ఆరోగ్యం పైన ప్రభావం**

కొన్ని పెయింట్లలో ఉండే భార లోహాలు అధిక మోతాదులో పర్యావరణంలోకి చేరి మనుషులు, జంతువులు, జలచరాలకు హానికరంగా మారవచ్చు. ముఖ్యంగా కలుషితమైన నీరు తాగడం, ఆ నీటితో పండించిన ఆహారం తీసుకోవడం ద్వారా కాలుష్య పదార్థాలు శరీరంలోకి ప్రవేశించే అవకాశం ఉంటుంది. అలాగే విగ్రహాల తయారీ సమయంలో దుమ్ము, పెయింట్ ఆవిరులు, రసాయనాలతో ప్రత్యక్షంగా పనిచేసే కార్మికులకు చర్మం, కళ్లకు, శ్వాసకోశానికి ఇబ్బందులు కలిగే అవకాశం ఉంది.

**మట్టి విగ్రహాలే పరిష్కారం**

భక్తి శ్రద్ధలతో పూజించడంతో పాటు ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. సహజ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలు, సహజ రంగులతో అలంకరించిన విగ్రహాలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ప్రజల ఆరోగ్యంతో పాటు పర్యావరణాన్ని కాపాడిన వాళ్ళం అవుతాం. ప్లాస్టిక్, థర్మాకోల్ అలంకరణలను తగ్గించి, సహజ సిద్ధమైనవి పునర్వినియోగించగల పదార్థాలను ఉపయోగించాలి. వీలైతే కృత్రిమ నిమజ్జన కుంటలను ఏర్పాటు చేసి, నిమజ్జనం అనంతరం వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగించే చర్యలు చేపట్టడం వల్ల కొంతవరకు మేలు జరగవచ్చు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వడమే నిజమైన బాధ్యత. మట్టి వినాయకుడిని పూజిద్దాం.. స్వచ్ఛమైన నీటిని, ఆరోగ్యకరమైన భవిష్యత్తును కాపాడుకుందాం.

# చేపలు ఉన్న చెరువులో వినాయక నిమజ్జనం చేస్తే నష్టపరిహారం చెల్లించాలి

- లేదంటే నిమజ్జనం అడ్డుకుంటాం
- ద్వంసలాపూరం పెద్ద చెరువు మత్స్యకారులు







సెప్టెంబర్ 13 ఖమ్మం: చేపల పెంపకం జరుగుతున్న ద్వంసలాపూరం పెద్ద చెరువులో మత్స్యకారులకు నష్టపరిహారం చెల్లించకుండా వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయవద్దని కొత్తగూడెం మత్స్యకారుల సోసైటీ సభ్యులు పగడాల మల్లేష్ అధ్యక్షులు ముద్రబోయిన అప్పారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నిమజ్జనం వల్ల చేపలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని, తమ జీవనోపాధి దెబ్బతింటుందని చెరువులో చెపల పెంపకానికి ప్రభుత్వాని పన్ను చెల్లిస్తున్నామని చెరుపై ఆదారాపడి సుమారు 80 కుటుంబాల వారు జీవిస్తున్నారని చెరువులో చెపల పెంపకానికి సభ్యులు ఒక్కొక్కరు లక్ష పైన అప్పులు తెచ్చి సుమారు కోటి రూపాయలు ఖర్చు చేసామని, గతంలో ఖమ్మం నగరంలోని కలుషిత నీరు చెరువులోకి రావడంతో టన్నుల కొద్దీ చేపలు చనిపోవడం జరిగిందని గత మూడు సంవత్సరాలుగా చేపలు పట్టెందుకు వీలులేకుండా మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు చెరువంతా గుర్రపుడెక్కతో నిండిపోయిందని మత్స్యకారులు తలపట్టుకుంటుంటే ఇప్పుడు వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు చెరువులో నిమజ్జనం చేస్తే విగ్రహిల వల్ల చెరువులో నీళ్ళు విషపూరితమై చేపలన్ని మృత్యువాత పడతాయని మత్స్యకారుల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాకథం ఏర్పడుతుందని అదేవిధంగా విగ్రహాలలో ఉండే ఇనుప సువ్వలు మత్స్యకారులకు కుచ్చుకొనె ప్రమాదం లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పంట పోలాలకు మూగజీవాలకు నిమజ్జనం వలన ప్రమాదమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చెరువు పరిసర ప్రాంతాల్లో ప్రజల అవసరాలకు వాడే గ్రౌండ్ వాటర్ విషపూరితమయ్యే ప్రమాదం లేకపోలేదని అన్నారు. ప్రభుత్వం వినాయక నిమజ్జనం ద్వంసలాపూరం పెద్ద చెరువు కాకుండా వేరే ప్రాంతానికి మార్చాలని డిమాండ్ చేశారు. చేపలు ఉన్న చెరువులో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయాల్సి వస్తే, ముందుగా మత్స్యకారులకు తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నష్టపరిహారం చెల్లించకుండా చెరువులో నిమజ్జనం చేపడితే తాము నిమజ్జనాన్ని అడ్డుకుంటామని ద్వంసలాపూరం మత్స్యకారుల కొత్తగూడెం సోసైటీ సభ్యులు హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ సమస్యపై వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ నిమజ్జన ప్రాంతాలను ఏర్పాటు చేయాలని వారు కోరారు. తమ జీవనోపాధికి నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు పగడాల శ్రీను, కార్యదర్శి పోతురాజు వెంకటేశ్వర్లు, సభ్యులు నాగటి శేషయ్య, మాకనబోయిన నాగేశ్వరరావు, రాంబాబు, చాగంటి శ్రీను, దుగ్యాల వెంకన్న, గొడుగు రాము, నాగటి వెంకన్న, పగడాల వెంకటేశ్వర్లు, లింగనబోయిన బాబు, నాగటి హనుమంతరావు, సలెంద్ర గోపి, మాకనబోయిన పార్వతి, దంతాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్ ఇస్కాన్ ఆలయంలో వైభవంగా ప్రారంభమైన 'కోటి భగవద్గీత మహా యజ్ఞం'

**కల్లూరు,సెప్టెంబర్13(విజన్ ఆంధ్ర)** హైదరాబాద్‌లోని అత్తాపూర్ ఇస్కాన్ శ్రీ రాధా కృష్ణ మందిరంలో జై హనుమాన్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 'కోటి భగవద్గీత మహా యజ్ఞం' కార్యక్రమం వైభవంగా ప్రారంభమైంది. ముంబై ఇస్కాన్ పీఠాధిపతుల ఆశీస్సులు అందుకున్న ట్రస్ట్ చైర్మన్ చెవుల నరేష్, మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భగవద్గీత గ్రంథాల ఉచిత పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చెవుల నరేష్ మాట్లాడుతూ... ద్వాపరయుగంలో కురుక్షేత్ర సంగ్రామంలో శ్రీకృష్ణ పరమాత్మ అర్జునుడికి బోధించిన భగవద్గీత సకల మానవాళికి సన్మార్గం చూపే దివ్య మార్గదర్శకమని పేర్కొన్నారు. సృష్టి, స్థితి, లయలతో పాటు భగవంతుని అవతార విశేషాలను అవగాహన చేసుకోవడానికి గీత ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. భగవద్గీత 18వ అధ్యాయంలో 68,69 శ్లోకాలు చెప్పినట్లుగా, గీతా జ్ఞానాన్ని ప్రచారం చేసేవారు మరియు పంపిణీ చేసేవారు శ్రీకృష్ణుడికి అత్యంత ప్రియమైన భక్తులవుతారని గుర్తుచేశారు. అన్న, వస్త్ర దానాల కంటే మనిషి అజ్ఞానాన్ని తొలగించే జ్ఞానదానమే అత్యంత శ్రేష్ఠమైనదని ఆయన స్పష్టం చేశారు. గీతా ప్రచారంలో పాల్గొనడం వల్ల పాపాలు తొలగి మోక్షం ప్రాప్తిస్తుందని, వ్యక్తుల్లో నైతిక మార్పు వచ్చి సమాజంలో ధర్మం రక్షించబడుతుందని తెలిపారు. 'కోటి భగవద్గీత' ఉచిత పంపిణీ యజ్ఞంలో పుస్తకాలు పంచడం ద్వారా లేదా ఆర్థికంగా సహకరించడం ద్వారా అశ్వమేధ యాగాలు, కోటి గోదానాల కంటే విశేషమైన పుణ్యఫలం లభిస్తుందని పేర్కొంటూ భక్తులందరూ ఈ మహత్తర కార్యంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



# జర్నలిస్టుల హక్కుల కోసం ఒక్కటైన కలం

## - ఐక్యవేదికగా యూనియన్లు, ప్రెస్‌క్లబ్‌లు.ఉమ్మడి హక్కుల సాధనే ప్రధాన లక్ష్యం



**సత్తుపల్లి, సెప్టెంబరు 13 (విజన్ ఆంధ్ర)** వార్తలు వేరు కావచ్చు... సంస్థలు వేరు కావచ్చుకానీ జర్నలిస్టుల హక్కుల విషయంలో అందరం ఒక్కటే అనే నినాదంతో సత్తుపల్లి జర్నలిస్టులు ఐక్యతకు నూతన బాటలు వేశారు. వివిధ జర్నలిస్టు యూనియన్లు, ప్రెస్‌క్లబ్‌ల ప్రతినిధులు ఒకే వేదికపైకి చేరి ఉమ్మడి హక్కుల సాధనే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.సదాశివునిపేటలో నిర్వహించిన జర్నలిస్టుల ఐక్యవేదిక సమావేశం స్నేహపూర్వక, ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది. చాలాకాలం తర్వాత వివిధ సంఘాలకు చెందిన జర్నలిస్టులు ఒకే వేదికపై కలుసుకుని పరస్పరం ఆత్మీయంగా పలకరించుకుంటూ, అభిప్రాయాలను పంచుకుంటూ ఉత్సాహంగా సమావేశంలో పాల్గొన్నారు. మొత్తం కార్యక్రమం ఒక జర్నలిస్టుల కుటుంబ ఆత్మీయ సమ్మేళనాన్ని తలపించింది.సమావేశంలో సీనియర్ రిపోర్టర్ బీవీ రామారావు మాట్లాడుతూఅందరం ఐక్యంగా ఉందాం జర్నలిస్టుల సమస్యలు, హక్కుల సాధన కోసం కలిసికట్టుగా ముందుకు సాగుదాం" అని పిలుపునిచ్చారు.జర్నలిస్టుల మధ్య చిన్నచిన్న భేదాలు ఉన్నా వాటిని పక్కనపెట్టి, అందరికీ సంబంధించిన సమస్యలపై ఒకే గొంతుకగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. ఐక్యతతోనే జర్నలిస్టుల హక్కులను సాధించుకోవచ్చని పేర్కొన్నారు.

**హక్కుల సాధనకు ఐక్యతే బలం**

ముఖ్య ప్రసంగీకులు సీనియర్ జర్నలిస్టు యం.డి. షైబుధిన్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం అన్ని యూనియన్లు, ప్రెస్‌క్లబ్‌లు ఒకే వేదికపైకి రావడం అభినందనీయమన్నారు.ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులు తమ సమస్యల పరిష్కారం కోసం కూడా సమష్టిగా ముందుకు రావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సంఘాలు వేరైనా జర్నలిస్టుల హక్కుల విషయంలో అందరి లక్ష్యం ఒక్కటే కావాలని సూచించారు.

**జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలే ప్రధాన లక్ష్యం**

జర్నలిస్టుల సంక్షేమంలో భాగంగా ఇళ్ల స్థలాల సాధనకు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రజల సమస్యలను నిత్యం అధికారుల దృష్టికి తీసుకెళ్తున్న జర్నలిస్టులు తమ సొంత ఇంటి కలను సాకారం చేసుకునేలా ప్రభుత్వంపై ఉమ్మడిగా ఒత్తిడి తీసుకురావాలని అభిప్రాయపడ్డారు."ప్రజలకు గొంతుకగా నిలిచే జర్నలిస్టుకు సొంత ఇంటి చిరునామా ఉండాలి" అనే ఆకాంక్ష సమావేశంలో బలంగా వ్యక్తమైంది.

**సత్తుపల్లి నుంచి రాష్ట్రానికి ఆదర్శ సందేశం**

జర్నలిస్టు యూనియన్లు, ప్రెస్‌క్లబ్‌లు వేర్వేరుగా ఉన్నప్పటికీ... హక్కుల సాధన విషయంలో అందరూ ఒక్కటిగా నిలవవచ్చని సత్తుపల్లి జర్నలిస్టులు చాటి చెప్పారు.సంస్థాగత విభేదాలను పక్కనపెట్టి, స్నేహభావంతో ఒకే వేదికపై కలిసి పనిచేయడం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల జర్నలిస్టులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు.కలం వేర్వేరు చేతుల్లో ఉండొచ్చు... కానీ జర్నలిస్టుల హక్కుల కోసం ఆ కలం రాసే అక్షరం ఒక్కటే కావాలి అనే స్ఫూర్తితో ముందుకు సాగాలని సమావేశం పిలుపునిచ్చింది.జర్నలిస్టుల సమస్యలు ఎవరివో కాదు అందరివని, హక్కులు కూడా ప్రతి జర్నలిస్టుకు సమానంగా అందాలని, అందుకోసం ఐక్యంగా అడుగు... సమష్టిగా పోరాటం... ఉమ్మడిగా సాధన అనే నినాదంతో ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించారు.సత్తుపల్లి జర్నలిస్టుల మధ్య కనిపించిన ఈ ఐక్యత, ఆత్మీయత, స్నేహభావం రాష్ట్ర జర్నలిస్టు సమాజానికే ఒక ఆదర్శంగా నిలవాలని పలువురు ఆకాంక్షించారు.

# మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

## - దమ్మపేట గ్రామపంచాయతీ కార్యాలయం నందు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేసిన పాలకవర్గం



దమ్మపేట, సెప్టెంబర్ 13 విజన్ ఆంధ్ర : పర్యావరణ పరిరక్షణలో భాగంగా దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఆదివారం సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, పాలక వర్గ సభ్యులు 100 మట్టి వినాయక విగ్రహాలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ మట్టి గణపతి విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు ఆధ్యాత్మికంగా కూడా ఎంతో మంచి జరుగుతుంది అని, వినాయక చవితి పండుగను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి అని తెలిపారు. ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే చర్యలను వ్యతిరేకిస్తూ పండుగల సాంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతగా మనమందరము మట్టి వినాయకుడు ముద్దు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో వద్దు అనే భావన ప్రతీ ఒక్కరిలో కలిగే విధంగా అవగాహన కల్పించాలన్నారు. పాలక వర్గ సభ్యులు ప్రతీ ఒక్కరికీ ముందస్తుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బాలస్వామి, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, రూపా రాంబాబు, పసుమర్తి కుసుమాంబ, చిన్నశెట్టి నాగలక్ష్మి ముక్తేశ్వరరావు, సిబ్బంది కొప్పర్తి శ్రీనివాసరావు, కాకాని గణేష్, భీమా శ్రీనివాసరావు, రాఘవులు, బసవయ్య, గ్రామస్తులు శంకరవర అయ్యప్ప, పామర్తి సర్వేశ్వరరావు, చవ్వా వెంకట్, కోకిలంపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రీ శ్రీ కళావేదిక నూతన కార్యవర్గం ఎన్నిక

## - అధ్యక్షులుగా జి. లక్ష్మణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ అబ్దుల్ నజీర్

**చర్ల,సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర):** తెలుగు భాష, సాహిత్య, సాంస్కృతిక పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న శ్రీ శ్రీ కళావేదిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఘనంగా ఎంపిక చేశారు, జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కుమార్ సారథ్యంలో జరిగిన ఈ ఎన్నికలో జాతీయ మహిళా అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, జాతీయ ప్రణాళిక అధికారి డాక్టర్ పార్థసారథి, జాతీయ అధికార ప్రతినిధి వి. వరలక్ష్మి సాయిరాం, రాష్ట్ర కోఆర్డినేటర్ తోటమల్ల సురేష్ బాబు పాలుపంచుకున్నారు. ఈ నూతన జిల్లా కార్యవర్గ అధ్యక్షులుగా జి. లక్ష్మణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ అబ్దుల్ నజీర్, ఉపాధ్యక్షులుగా తంగెళ్ళపల్లి శంకరాచారి, జిల్లా కమిటీ కార్యదర్శిగా పోతర్లంక జయరామ్ ఎన్నికయ్యారు, అలాగే జిల్లా కార్యదర్శులుగా తోకల సాంబశివరావు, మహమ్మద్ ముస్తఫా, ఈగపాటి రంజన్, శ్యామ్ సునర్కాని,గుమ్మడపు దుర్గాప్రసాద్, ఆర్. శ్రీకృష్ణ రావు మరియు సహాయ కార్యదర్శులుగా విక్టోరియా రాణి, ఎ. ఎక్కిరాజు రాణి ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. లక్ష్మణ్ కుమార్, సయ్యద్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ జిల్లాలో సాహిత్య వికాసానికి, కళాకారుల ప్రోత్సాహానికి నిరంతరం కృషి చేస్తామని, సెప్టెంబర్ 20న జరగనున్న 176వ కవి సమ్మేళనాన్ని విజయవంతం చేస్తామని



తెలిపారు, ఈ సందర్భం గా శ్రీ శ్రీ కళావేదిక జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కుమార్ కి నూతన కమిటీ సభ్యులు ధన్యవాదాలు



తెలియజేశారు, కమిటీ ఎన్నిక పట్ల జిల్లా కవులు, రచయితలు హర్షం వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.




# పట్లూర్ ఘనంగా బాల వినాయకుడి ఆగమన వేడుకలు

## - భక్తి.. కళ.. యువత ఉత్సాహం కలగలిసిన సంబరం

## - చిన్నారుల భరతనాట్య ప్రదర్శనకు కరతాళధ్వనులు





**మర్పల్లి, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర):** మండలంలోని పట్లూర్ గ్రామంలోని బాల వినాయకుడి 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బాల వినాయక యూత్ ఆధ్వర్యంలో కొత్త ట్రేడ్ సిటీ సహకారంతో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శనివారం రాత్రి ఆగమన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలు సందడిగా సాగాయి.ఈ సందర్భంగా సంప్రదాయ వేషధారణలో చిన్నారులు వేదికపై ప్రదర్శించిన భరతనాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లయబద్ధమైన అడుగులు, అద్భుతమైన హావభావాలు, చక్కటి అభినయం, సంప్రదాయ నృత్య భంగిమలతో చిన్నారులు ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సంగీతానికి అనుగుణంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యం చూపరులను మంత్రముగ్ధులను చేసింది.చిన్నారుల ప్రతి నృత్య భంగిమకు ప్రేక్షకులు కరతాళధ్వనులతో, హర్షధ్వానాలతో ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. ప్రదర్శన కొనసాగినంతసేపు వేదిక పరిసరాలు చప్పట్లతో మార్మోగాయి. చిన్నారుల ప్రతిభను చూసిన గ్రామస్థులు, భక్తులు వారిని ప్రోత్సహిస్తూ అభినందనలు తెలిపారు.ఇంత చిన్న వయసులోనే శాస్త్రీయ నృత్యంలో అద్భుత ప్రతిభను కనబరచడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. సంప్రదాయ కళలకు ప్రాధాన్యతనిస్తూ భరతనాట్య ప్రదర్శనను ఏర్పాటు చేసిన బాల వినాయక యూత్ నిర్వాహకులను గ్రామస్థులు అభినందించారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాలు

## - సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి




**రంగారెడ్డి/అబ్దుల్లాపూర్ మేట్ సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాల్లో అమరుల త్యాగం మరువలేనిదని, చరిత్రలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, పోరాట పటిమ సువర్ణాక్షరాలతో లిఖించబడి ఉంటుందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం ఆర్కేనగర్ లో సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జరుగుతున్న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా అమరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ.. అమరుల ఆశయాలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్టు మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్, అబ్దుల్లాపూర్ మెట్టు మండల్ సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ, ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ దాసరి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు పొన్నాల యాదగిరి, పెరాల గోపి, కారంపూడి నరసింహ, శోభన్ బాబు,ఉప్పలయ్య, కనకయ్య, అశోక్, దార్ల శైలజ, గంగ, సాకలి నరసింహ, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో శ్రీ గణపతి నవరాత్రుల మహోత్సవం

## - శ్రీ గాయత్రీ నగర్ కాలని సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఉమ్మడి బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ శ్రీ సేవలాల్ మహారాజ్ బంజారదళ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర):** సాహెబ్ నగర్ డివిజన్ శ్రీ గాయత్రీనగర్ కాలని సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఉమ్మడి బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ శ్రీ సేవలాల్ మహారాజ్ బంజారదళ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్ శ్రీ గణేష్ నవరాత్రి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తిశ్రద్ధతో నిర్వహించుకునే శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఈ సంవత్సరం కూడా అత్యంత వైభవంగా నిర్వహించుకోవాలని, విఘ్నాలను తొలగించి, సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం, శాంతి మరియు శుభాలను ప్రసాదించే శ్రీ శ్రీ గణపతి స్వామివారి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రార్థించారు. ఈ పవిత్రమైన నవరాత్రి ఉత్సవాలు కేవలం ఒక ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరిలో ఐక్యత, సోదరభావం, పరస్పర సహకారం, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే ఒక మహత్తరమైన కార్యమని కుటుంబ సభ్యులు చిన్నారులు, యువత, మహిళలు, పెద్దలు ఐకమత్యంతో, భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో ఉత్సాహంగా పాల్గొనీ శ్రీ శ్రీ బొజ్జ గణపతి స్వామి ఆశీస్సులు అందుకోవాలని కోరారు.

# బోధనంపల్లి లో కారు జోరు కాంగ్రెస్‌కు భారీ షాక్

## - ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుండి బి అర్ ఎస్ లో వందమంది చేరిక



**కేశంపేట, సెప్టెంబర్ 13( విజన్ ఆంధ్ర న్యూస్):** మండల పరిధిలోని బోధనం పల్లి గ్రామానికి చెందిన కంటెస్టెడ్ సర్పంచ్ పిప్పల శేఖర్ మరియు మాజీ ఉపసర్పంచ్ లింగారెడ్డి ఆధ్వర్యంలో గ్రామం నుండి సుమారు వందమంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి వారికి బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో పార్టీకి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని నాయకులు తెలిపారు. ఈ చేరికలతో బోధనం పల్లి లో బిఆర్ఎస్ కు మరింత బలం చేకూరుతుందని పార్టీ శ్రేణులు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు.. పిప్పళ్ళ శేఖర్ కురుమ, వార్డు మెంబర్లు ఎగిరే చెన్నయ్య, గౌరిగే కోటేశ్వర్, తుండు చిన్న కిష్టయ్య, తర నరేందర్, దోమ కిష్టయ్య, కోనపల్లి లక్ష్మయ్య, గౌరిగే వెంకయ్య, గౌరిగే నరసింహ, ఎదిరే ఐలయ్య, ఇమిడి రాములు, ఇమిడి నరసింహ, గుట్టలి,యాదయ్య ఇమిడి వెంకటయ్య, ఇప్పల కుమార్, నీల నారాయణ, బుడుగు కుమార్, ఎదిరి మహేష్, కోసి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, తిప్పల సాయిలు, తిప్పల రాములు,పిప్పల రాధాకృష్ణ దయ్యాల యాదయ్య దోమ యాదయ్య,పిచ్చకుంట్ల శ్రీకాంత్ పిచ్చకుంట్ల కుమార్, పిచ్చకుంట్ల రాఘవ, గుట్టలు మల్లయ్య, బుడుగు నరసింహ, మాల నరసింహ పిప్పళ్ళ మల్లేష్,శ్రీశైలం, తుడు మహేష్,రవికుమార్ పిప్పల యాదయ్య,బైగడ్డ చంద్రయ్య,దోమ జగదీష్, తుడు మనీష్ తుడుం సాయి,పిచ్చకుంట్ల శేఖర్ తిప్పల రమేష్, తుడుం ప్రదీప్, పిప్పళ్ళ శ్రీకాంత్ బిక్షపతి, గణేష్, శ్రీకాంత్ బుడుగు శ్రీశైలం, పిప్పల కిట్టు,ప్రతాప్ ఎదిరే శ్రీశైలం, ఎదిరే శివకుమార్, ఎమ్మిడి అరుణ్, గౌరిగె శ్రీనాథ్, గౌరిగి చింటూ గౌరిగి నందు, ఎడిగే రామకృష్ణ తదితరులు టిఆర్ఎస్ లో తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రామకృష్ణ కౌన్సిలర్ అనిత రఘునాథ్, కేశంపేట సర్పంచ్ శ్రీశైలం యాదవ్, బొమ్మలపల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి, సర్పంచ్ నాగిళ్ల వెంకట్ కమదానం సర్పంచ్ లతా కిరణ్ గౌడ్ మహాదేవపూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి, కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ శేఖర్ పంతులు ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు యాదవ్ మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ రాజు నిడద వెల్లి మాజీ సర్పంచ్ జయసింగ్ పాపిరెడ్డి కూడా మాజీ సర్పంచ్ విష్ణు వర్ధన్ రెడ్డి ఇప్పలపల్లి మాజీ ఎంపీటీసీ రామచందర్, ఉప సర్పంచ్ సహదేవ్ సింగిల్ విండో మార్చి డైరెక్టర్ పల్నాటి కృష్ణయ్య నాయకులు నాగరాజు మన్మధ రెడ్డి బద్రునాయక్ మనీ గౌడ్ శేఖర్ చింటూ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# మట్టి వినాయకులనే పూజించాలి

## - పీఓపీ విగ్రహాలకు దూరంగా ఉండాలి

## - బీసీ సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ

## - జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్



తాండూరు సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర) వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు మట్టి వినాయకుల వినియోగాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో బీసీ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని విషాల్ మార్ట్ వద్ద బీసీ సంఘం అధ్యక్షులు కందుకూరి రాజ్‌కుమార్ పాల్గొని భక్తులకు మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకులనే పూజించాలని, పర్యావరణానికి హాని కలిగించే పీఓపీ విగ్రహాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటంతో పాటు, మట్టి విగ్రహాల తయారీపై ఆధారపడి జీవించే కులవృత్తుల వారికి ప్రోత్సాహం, ఉపాధికి చేయూత అందించినట్లు అవుతుందని తెలిపారు.

# మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన హోప్ ఫౌండేషన్



**షాబాద్, సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం షాబాద్‌లో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు భక్తులకు మట్టి విగ్రహాలను అందజేసి, వాటినే ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు.రసాయనాలతో తయారైన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని వారు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణహితమైన మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రకృతి పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ ప్రతినిధులు మల్లికార్జున్, శ్రీనివాస్,అశోక్,బస్వరాజ్,రాఘవేందర్,సత్యేందర్ పాల్గొన్నారు.

# కందివనంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఏర్పాటు

**- అధ్యక్షుడిగా జె. హీరు నాయక్ ఎంపిక**

**- నియామక పత్రాలు అందజేసిన మండల అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్**



షాద్ నగర్, విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 13 : ఫరూక్‌నగర్ మండలం కందివనం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా జె. హీరు నాయక్ను ఎంపిక చేశారు. మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు ప్రక్రియ కొనసాగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామ కమిటీల ఎంపికలో ఎలాంటి బలవంతం లేదని తెలిపారు. గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువకులు, మాజీ అధ్యక్షుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఏకాభిప్రాయంతో కమిటీ అధ్యక్షుడిని ఎంపిక చేస్తున్నట్లు చెప్పారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తే పదవులు వాటంతట అవే వస్తాయని, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే ప్రతి కార్యకర్త ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు హీరు నాయక్ అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని, అంతర్గత విభేదాలకు తావివ్వకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ఫరూక్‌నగర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, ఎలికట్ట మాజీ ఎంపీటీసీ శ్రీశైలం ముదిరాజ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మండల కమిటీ సభ్యులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలి

**- పాలమాకుల జంగయ్య**



చేవెళ్ల, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో రైతులు, కార్మికులు, పేదల హక్కుల కోసం ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని సీపీఐ జాతీయ సమితి సభ్యులు, జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జి కే. రామస్వామి అధ్యక్షతన నిర్వహించిన పోరాట 78వ వార్షికోత్సవ సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరి, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన మహత్తర ప్రజా పోరాటమని అన్నారు. ఆ పోరాటంలో అమరులైన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయ, భవన నిర్మాణ, ఆటో, అసంఘటిత రంగ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, కార్మిక హక్కులపై దాడులకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు, కార్మికులు, కూలీలు, పేదలు ఐక్యంగా తమ హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అమరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారి ఆశయాల సాధనకు నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహించడమే నిజమైన నివాళి అని జంగయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు వడ్ల మంజుల, కౌలు సంఘం రాష్ట్ర నాయకులు సుబన్ రెడ్డి, పావయ్య, ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్ గౌడ్, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, బికేయంయు జిల్లా అధ్యక్షుడు అంజయ్య, చేవెళ్ల మండల పార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి, మొయినాబాద్ మండల పార్టీ కార్యదర్శి శ్రీనివాస్, షాబాద్ మండల పార్టీ కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం, శంకర్ పల్లి మండల కార్యదర్శి సుధీర్, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు, బాబురావు, కృష్ణ, మండల బివో సి కార్యదర్శి శ్రీనివాస్, హనుమంత్, లలిత, వెంకటమ్మ, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్యకు బీసీ నాయకుల శుభాకాంక్షలు



చేవెళ్ల, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని చేవెళ్ల మండల బీసీ నాయకులు ఆదివారం నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. బీసీల హక్కులు, అభ్యున్నతి కోసం ఆర్. కృష్ణయ్య చేస్తున్న కృషిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తాము కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. బీసీ సంఘం బలోపేతానికి ఆయన సూచనలు, ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య వారితో ఆత్మీయంగా ముచ్చటించారు. కార్యక్రమ ంలో చేవెళ్ల మండలానికి చెందిన బీసీ నాయకులు కందికొండ మహేందర్ గౌడ్, గౌండ్ల కృష్ణ గౌడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్. కృష్ణయ్య పుట్టినరోజు వేడుకలు



తాండూరు సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర) జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య 73వ పుట్టినరోజు వేడుకలను బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి సి సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ కేక్ కట్ చేసి ఆర్. కృష్ణయ్య కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ శుకూర్, బీసీ జిల్లా నాయకులు గడ్డం వెంకటేశ్, మహిళా ప్రతినిధులు మంజుల, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుతో సంక్షేమ పథకాలు సులభతరం

**- దేవర సమతవెంకట్ రెడ్డి**



చేవెళ్ల, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): స్మార్ట్ రేషన్ కార్డుతో అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సులభంగా అందుతాయని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతవెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డులో కౌన్సిలర్ దావల్గారి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. అనంతరం కౌన్సిలర్ దావల్గారి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... వార్డులోని ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్డులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాముగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్, గోనె ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, కో.ఆప్షన్ సభ్యులు ఫరిన్ ఖదీర్ పాషా, నాయకులు పడాల ప్రభాకర్, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, ఎర్రగోపాల్ యాదవ్, విజయ్, దావల్గారి నరేందర్ రెడ్డి, యాదయ్య గౌడ్, ప్రశాంత్, సాయి గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడిని పూజించండి పర్యావరణాన్ని కాపాడండి

**- రామకృష్ణారావు**



చేవెళ్ల, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షించాలని రాష్ట్ర పర్యావరణవేత్త రామకృష్ణారావు పిలుపునిచ్చారు. వినాయక చవితిని పురస్కరించుకుని ఆదివారం ఆయన ఆధ్వర్యంలో చేవెళ్ల హనుమాన్ టెంపుల్ ప్రాంగణంలో మట్టి విగ్రహాల ఉచిత పంపిణీ చేపట్టారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో పర్యావరణానికి కలిగే నష్టాన్ని నివారించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మట్టి విగ్రహాలు నీటిలో సులభంగా కలిసిపోవడంతో కాలుష్యం తగ్గుతుందని రామకృష్ణారావు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహిత గణపతులను ప్రతిష్ఠించి ప్రకృతి సంరక్షణకు సహకరించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. కార్యక్రమానికి భక్తులు, స్థానికులు విశేషంగా స్పందించారు.

# కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్.. రాకొండలో

# బుయ్యని శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం

- తేనేటి విందులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు
- గ్రామస్థులతో ఆత్మీయ ముచ్చట..
- అభివృద్ధి, ప్రజా సమస్యలపై చర్చ



**పరిగి, సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర):** పరిగి నియోజకవర్గం దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. కాంగ్రెస్ నాయకుడు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి గ్రామానికి రావడంతో దోమ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. రాకొండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చాపల లక్ష్మయ్య సోదరుడు చాపల బద్రి గత వారం నిర్వహించిన నూతన గృహప్రవేశ కార్యక్రమానికి బుయ్యని శ్రీనివాస్ రెడ్డి హాజరు కాలేకపోయారు. దీంతో ఆదివారం ఏర్పాటు చేసిన తేనేటి విందుకు ఆయన హాజరై కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా గడిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డిని నాయకులు, కార్యకర్తలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామస్థులతో కలిసి ఆత్మీయంగా ముచ్చటించిన శ్రీనివాస్ రెడ్డి గ్రామ అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, స్థానిక సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేయాలనే ఉద్దేశంతో గ్రామస్థులతో చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమ మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి, మాజీ జిల్లా అధికార ప్రతినిధి ఈడిగి రమేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ కొత్త జంగయ్య, కొత్త చంద్రయ్య, చాపల శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మజ్జిగ వెంకటయ్య, కొత్త అంజయ్య, చాపల వెంకటయ్య, పిల్లి వెంకటయ్య, మజ్జిగ నర్సిములు, పిల్లి మురళి, పిల్లి ఆంజనేయులు, బండి వెంకటయ్య, వడ్ల సురేందర్, మజ్జిగ శ్రీనివాస్, మజ్జిగ మహేష్, రామ్‌లాల్, కావలి శ్రీనివాస్, ఎండి ఇమ్రాన్, కావలి రామచంద్రయ్య, మజ్జిగ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# రావులపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**చేవెళ్ల, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర):** గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ తెలిపారు. ఆదివారం చేవెళ్ల మండల పరిధి రావులపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో మెడికవర్ ఆసుపత్రి, హైటెక్ సిటీ ఆధ్వర్యంలో ఆయన సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్డియాలజిస్టు డాక్టర్ సాయి కిరణ్, గైనకాలజిస్టు డాక్టర్ లీడియా ఆధ్వర్యంలో గుండె, మహిళల ఆరోగ్య పరీక్షలు, రెండు డీ ఎకో, కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి వైద్య సలహాలు అందించడంతో పాటు వివిధ వ్యాధులకు సంబంధించిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలు పొందారు. కార్యక్రమంలో సీనియర్ మార్కెటింగ్ అసోసియేట్ వి. శ్రీనివాస్, ఉపసర్పంచ్ అనూష అంజన్‌కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మట్టి వినాయకులతో పర్యావరణ పరిరక్షణకు బాట

- భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా వినాయక చవితి జరుపుకోవాలి
- మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్



**పరిగి, సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర):** వినాయక చవితి పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పరిగి పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ కోరారు. ఆదివారం పరిగి పట్టణంలోని దాసాంజనేయ స్వామి దేవాలయంలో ప్రజలకు ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పీఏసీఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి పంతులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పర్యావరణానికి హాని కలగకుండా పండుగలను జరుపుకోవాలనే ఉద్దేశంతో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని సూచించారు. వినాయక మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలని, భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించాలని ఆమె కోరారు. పండుగ సందర్భంగా ప్రజలు పరస్పరం సహకరించుకుంటూ సోదరభావంతో వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు గనిమోని శ్రీనివాస్, బుర్కని బాలు, రాజేందర్, మహిళా కాంగ్రెస్ నాయకులు సురేఖ రెడ్డి, లక్ష్మి, రాంచంద్రరెడ్డి, నివాస్ చారి, మల్లేష్, గణేష్, వంశీ, సిద్ధు, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

- బేగరి పర్మయ్య మృతిపై సంతాపం..
- కుటుంబ సభ్యులకు ఓదార్పు



చేవెళ్ల, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర) : చేవెళ్ల మండల పరిధి అంతారం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు, చేవెళ్ల నమస్తే తెలంగాణ విలేఖరి ప్రవీణ్ కుమార్ తండ్రి బేగరి పర్మయ్య మృతి నేపథ్యంలో ఆదివారం పలువురు నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. చేవెళ్ల, ముడిమ్యాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, చేవెళ్ల మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, స్థానిక యువ నాయకుడు ఘనపురం తరుణ్, హై కోర్టు అడ్వొకేట్స్ పల్లెబోయిన యాదవ రాజు, ప్రసాద్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పర్మయ్య మృతి కుటుంబ సభ్యులతో పాటు గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు.

# ప్రజా పాలన అంటే అరెస్టులు చేయడమేనా?

## - పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అరెస్ట్

## - కాడ్లాపూర్ భూ బాధితులను పరామర్శించేందుకు వెళ్తుండగా అరెస్ట్ చేసిన పోలీసులు



**కుల్కచర్ల, సెప్టెంబర్, 13(విజన్ ఆంధ్ర):** ప్రజా పాలన అంటే అక్రమ అరెస్టులు చేయడమేనా అంటూ బీఆర్ఎస్ పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మండిపడ్డారు. పరిగి మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ నాయకులు మహేష్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి కుల్కచర్ల పోలీస్టేషన్ కు తరలించాలి. పరిగి మండలం కాడ్లాపూర్ భూ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు, బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డిని కుల్కచర్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసులు తనను ఎందుకు అడ్డుకుంటున్నారంటూ మహేష్ రెడ్డి పోలీసులను ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల కోసం పోరాడే హక్కు ఉందంటూ బాధిత ప్రజలకు ధైర్యం చెప్పే స్వేచ్ఛ లేదా అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాడ్లాపూర్ రైతులు తమ భూముల కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ధర్నా చేస్తున్నారని, అలాంటి బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న తనను మీరు ఎందుకు అడ్డుకుంటున్నారని మహేష్ రెడ్డి ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనని ఆయన పేర్కొన్నారు. కాడ్లాపూర్ భూ బాధిత రైతులకు అండగా ఉంటామని, వారి సమస్య పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తామని మహేష్ రెడ్డి స్పష్టం చేశారు. అరెస్ట్ అయిన వారిలో కుల్కచర్ల మాజీ రైతు బంధు మండల అధ్యక్షులు పీరంపల్లి రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శేరి రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్,మాజీ ఎంపీటీసీ సభ్యులు మాలే కృష్ణయ్య గౌడ్,పరిగి మున్సిపల్ కౌన్సిలర్లు ఎస్. భాస్కర్,రవి, శ్రీనివాస్, పరిగి మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ పరిగి మండల అధ్యక్షులు ఆంజనేయులు, దోమ మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం సీనియర్ నాయకులు అంతారం మొగులయ్య, ప్రవీణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# భైర్ఖన్‌పల్లిలో వెలుగు నింపిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



## - సొంత నిధులతో రెండు ఐమాక్స్ లైట్లు ఏర్పాటు- గ్రామస్తులు హర్షం

**కేశంపేట, సెప్టెంబర్ 13 ( విజన్ ఆంధ్ర న్యూస్):** మండల పరిధిలోని భైర్ఖన్ పల్లి గ్రామంలో ఆదివారం రెండు ఐమాక్స్ లైట్లు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం తన సొంత నిధులతో ఈ లైటులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలో రాత్రి వేళల్లో వెలుతురు సమస్యను దృష్టిలో పెట్టుకొని ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తుల వర్షం వ్యక్తం చేశారు వీటి ఏర్పాటుతో రాత్రి సమయంలో ప్రజలు వాహనదారులకు మరుగైన వెలుతురు అందడంతో పాటు భద్రతకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి ప్రజల అవసరాల కోసం తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ యువ నాయకులు శివకుమార్ యాదవ్. మాజీ సర్పంచ్ జి కృష్ణయ్య, డిప్యూటీ సర్పంచ్. దాన్సింగ్ నాయక్. వార్డు సభ్యులు లక్ష్మీ రాజు నాయక్. గోవింద నాయక్ ప్రకాష్ యాదవ్ కుమ్మరి వసంత వెంకటేష్ వసంత వెంకటేష్, మక్కురి మహేష్, కేశంపేట సర్పంచ్ భుజం శ్రీశైలం యాదవ్, కొండ రెడ్డి పల్లి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు శేఖర్ పంతులు, ఎల్ హెచ్ పి ఎస్ కొత్తూరు మండల అధ్యక్షులు, బాబు రాజు నాయక్, గూడూరు మాజీ సర్పంచ్ రవి నాయక్,తదితరులు పాల్గొన్నారు.